



# కరపత్రం

SINCE 2014

సోమవారం డిసెంబర్ 22 2025 | సంపుటి : 2 | సంచిక : 78 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం..
## హాజరైన గవర్నర్, సీఎం రేవంత్

హైదరాబాద్:
శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తేనీటి విందు ఇచ్చారు. ఆదివారం సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఎట్ హోమ్ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనసభ స్పీకర్ ప్రసాదరావు, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే..
## నీటివాటాలపై చర్చిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్:
భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ఇప్పటికైనా బయటకు రావడం చాలా సంతోషకరమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో కేసీఆర్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి స్పందించారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే నీటి వాటాల విషయంలో తెలంగాణ అన్యాయం జరిగిందని సీఎం అన్నారు. చెప్పిన అబద్దాలు చెప్పకుండా.. అబద్దాలనే పెట్టుబడిగా మాట్లాడారని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఎక్కువ జలదోపిడీ జరిగిందన్నారు.
"811 టీఎంసీల నికర జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది కేసీఆరే. నీటి వాటాలపై సంతకం చేసి 3 జిల్లాలకు మరణ శాసనం రాశారు. కృష్ణా జలాల్లో 71శాతం వాటా కావాలని కొట్లాడుతున్నాం. ఏపీ జలదోపిడీకి దోహదం చేసింది కేసీఆరే. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు.

2లో..

## ఆ రెండు పార్టీలు పాలమూరుకు ద్రోహం చేశాయి

**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపైనే సమావేశం ఎజెండా**

- తెలంగాణ ఏర్పాటుకు ముందూ, ఇప్పుడూ పాలమూరు అన్యాయానికి గురైందన్న వ్యాఖ్య
- కేంద్రం, రాష్ట్రం కలిసి పాలమూరు ప్రాజెక్టును దెబ్బతీశాయని విమర్శ
- సమైక్య రాష్ట్రంలో అత్యధిక అన్యాయం పాలమూరుకే జరిగిందన్న వ్యాఖ్య
- పాలమూరుకు 174 టీఎంసీలు రావాల్సి ఉందని స్పష్టం
- బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపులను అమలు చేయలేదన్న ఆరోపణ
- బీఆర్ఎస్ పాలనలో పాలమూరుకు ప్రాధాన్యం ఇచ్చామన్న కేసీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్టమని తీవ్ర విమర్శ
- రెండేళ్లయినా పాలమూరు ప్రాజెక్టులో పురోగతి లేదన్న ఆరోపణ
- 40 టీఎంసీలకే సరిపోతుందంటూ కేంద్రానికి లేఖ రాయడంపై అభ్యంతరం
- పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో ప్రజా ఉద్యమం ప్రకటింపు
- భారీ బహిరంగ సభలు, గ్రామ గ్రామాన ఉద్యమం చేస్తామన్న హెచ్చరిక

2లో

హైదరాబాద్:
తెలంగాణ ఏర్పడక ముందు రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వాలు పాలమూరుకు ద్రోహం చేశాయని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కూడా మరోసారి అలాగే వ్యవహరిస్తోందని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఆంధ్రప్రదేశ్ ఏర్పాటే తెలంగాణ, ప్రత్యేకించి పాలమూరు పాలిట పెనుశాపంగా మారింది. ఇవాళ్టి సమావేశం ప్రధాన ఎజెండా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అంశం. కేంద్రం, రాష్ట్రం.. పాలమూరు ప్రాజెక్టుకు చేసిన ద్రోహంపైనే చర్చ జరిగింది. సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి గురైన జిల్లా పాలమూరు. ఆ జిల్లా ప్రాజెక్టులకు 174 టీఎంసీలు రావాల్సి ఉంది"
"పాలమూరు జిల్లాలో కృష్ణానది 300 కి.మీ ప్రవహిస్తోంది. ఉద్యమ సమయంలో పాలమూరుకు జరిగిన అన్యాయం వివరించా. బచావత్ ట్రైబ్యునల్ పంపకాల్లో పాలమూరు గురించి స్పష్టంగా చెప్పారు.






## 'కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా?'

- బీజేపీ 12 ఏళ్లు VS కాంగ్రెస్ 2 ఏళ్లు - చర్చకు సవాల్
- మూసీ, మెట్రో పనులకు అడ్డంకుల ఆరోపణ
- హామీల్లో ఎక్కువవి అమలు చేశామన్న కాంగ్రెస్
- కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్న డిమాండ్
- నదీజాల సమస్యలకు కేసీఆర్, హరీష్ కారణమన్న విమర్శ
- వ ృథా ప్రాజెక్టులపై తీవ్ర ఆరోపణ
- అప్పులపై కేసీఆర్ సమాధానం ఇవ్వాలన్న డిమాండ్
- పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ 70% విజయం
- బీఆర్ఎస్ పరిస్థితి ఏంటని ప్రశ్న

2 లో




2లో..

## ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు?

- » పదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదన్న విమర్శ
- » లక్షల కోట్ల అప్పులు వృథా చేశారన్న ఆరోపణ
- » కృష్ణా జలాల్లో పాలమూరు-నల్గొండకు అన్యాయం
- » పెండింగ్ ప్రాజెక్టులకు కేసీఆర్‌లిల్లి కారణమన్న ఆరోపణ
- » రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారని వ్యాఖ్య
- » కాళేశ్వరం కూలిపోవడానికి కేసీఆర్ బాధ్యుడన్న విమర్శ
- » కమీషన్ల కోసమే అంచనాలు పెంచారన్న ఆరోపణ



## ప్రతి ఒక్కరిని విచారించాలి:
## ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ కీలక నిర్ణయం

ప్రతి ఒక్కరిని విచారించాలి: ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ కీలక నిర్ణయం

హైదరాబాద్:
తెలంగాణ పాలిటిక్స్ ను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలోని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించి.. పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని సిట్ నిర్ణయించింది.
కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర దర్యాప్తు జరిపేందుకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ప్రభుత్వం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్ )ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సజ్జనార్ పర్యవేక్షణలో 9 మంది సభ్యులను నియమించారు.

2లో..



## ఆరు గ్యారంటీల అమలు పట్టించుకున్నారా? సోనియాకు కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

హైదరాబాద్:
తెలంగాణలో స్వయంగా ప్రకటించిన 6 గ్యారంటీలు, మేనిఫెస్టో అమలు గురించి ఏనాడైనా తెలుసుకునేందుకు ప్రయత్నించారా? అని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కనీసం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సమయంలోనైనా వీటి అమలు గురించి ఆరా తీశారా? అంటూ ఓ బహిరంగ లేఖ రాశారు. "ఆనాడు ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టి..

2 లో

## కోడలితో అక్రమ సంబంధం..

### - సుపారి గ్యాంగ్‌తో కుమారుడిని హత్య చేయించిన తండ్రి

కరీంనగర్
కోడలితో ఉన్న అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని తండ్రే.. సుపారీ ఇచ్చి కుమారుడిని హత్య చేయించిన ఘటన కరీంనగర్ జిల్లాలో చోటు చేసుకుంది. హత్య అనంతరం మిగిలిన సుపారీ డబ్బుల కోసం నిందితులంతా ఒకే చోటుకు చేరడంతో పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్ మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు.




మిగతాది 2లో

## మాజీ మావోయిస్టు గాదె ఇన్నయ్య అరెస్ట్

వరంగల్:
వరంగల్ జిల్లాలో ఎన్ఐఏ అధికారులు సోదాలు చేపట్టారు. మాజీ మావోయిస్టు గాదె ఇన్నయ్య ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. జనగామ జిల్లా జాఫర్‌గఢ్ గాదె ఇన్నయ్య ఆశ్రమంలోనూ ఎన్ఐఏ సోదాలు చేపట్టింది. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై సోదాలు చేపట్టిన ఎన్ఐఏ అధికారులు.. గాదె ఇన్నయ్యతో పాటు యూట్యూబ్ ఛానల్‌పై కేసు నమోదు చేశారు. ఆదివారం.. నాలుగు వాహనాల్లో వచ్చిన ఎన్ఐఏ అధికారులు.. ఇన్నయ్యను అదుపులోకి తీసుకున్నారు.
ఇన్నయ్యను అరెస్ట్‌చేసేందుకు ఆశ్రమానికి వచ్చిన ఎన్ఐఏ అధికారులను చిన్నారులు అడ్డుకున్నారు.




మిగతాది 2లో



## క్రోమ్, వాట్సాప్ యూజర్లకు 'సైబర్ భద్రత'పై హెచ్చరిక!

గూగుల్ క్రోమ్ బ్రౌజర్ లోపాలు, వాట్సాప్ ఖాతా టేకోవర్ వంటి పద్ధతుల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజల్ని లక్ష్యంగా చేసుకొంటున్నట్లు అధికారులు తెలిపారు.

# క్రోమ్, వాట్సప్ యూజర్లకు 'సైబర్ భద్రత'పై హెచ్చరిక!

మొదటిపేజీ తరువాయి
ఇవి డేటా చౌర్యం, ఆర్థిక నష్టానికి దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందువల్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB) డైరెక్టర్ శిఖా గోయెల్ హెచ్చరించారు. వినియోగదారులు తమ యాప్‌లను అప్‌డేట్ చేయాలని, ఓటీపీలు లేదా వెరిఫికేషన్ కోడ్‌లను ఎవరికీ షేర్ చేయొద్దని సూచించారు. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే 1930కు కాల్ చేయడం లేదా http://cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేస్తూ టీజీసీఎస్‌బీ వేదికగా 'ఎక్స్'లో పెట్టిన పోస్టులో ఆమె పేర్కొన్నారు. ఏ రకంగా దాడికి పాల్పడతారు? ఏం చేయాలి తదితర అంశాలను అందులో వివరించారు.

### ఈ దాడి ఎలా జరగొచ్చు?

క్రోమ్ దాడి: మీరు హానికరమైన వెబ్‌లింక్/URL ఓపెన్ చేస్తే క్రోమ్‌లో ఉన్న లోపం ద్వారా దుర్వినియోగం జరగవచ్చు. మీ బ్రౌజర్ డేటా, సేవ్ చేసిన పాస్‌వర్డ్స్ డేటా అనధికారికంగా లభిస్తాయి.

వాట్సప్ టేకోవర్ (ఘోస్ట్ పెయిరింగ్ అటాక్) ద్వారా..

ఫేస్‌బుక్ ఫొటో ట్యాగ్ ద్వారా లేదా ఆఫర్లు, హెచ్చరిక ద్వారా గానీ నకిలీ లింక్/మెసేజ్ వస్తుంది.

అలా వచ్చిన లింకును నిజమైందేనని మీరు భావించి వాట్సప్ వెరిఫికేషన్/పెయిరింగ్ కోడ్ నమోదు చేస్తే.. నేరస్థులు తమ డివైజ్‌ను లింక్డ్ డివైజెస్ ద్వారా జత చేస్తారు. మీ వాట్సప్ పనిచేస్తూనే ఉంటుంది. నేరగాళ్లు కూడా మీ వాట్సప్ చాట్‌ను గమనిస్తుంటారు.

### ఏం చేయాలి?

మీ ఖాతా నేరస్థుడి పర్యవేక్షణలో ఉందని అనుమానం వస్తే.. సంబంధిత యాప్/బ్రౌజర్‌ని వాడటం వెంటనే ఆపేయండి.

అన్ని ఆధారాలనూ భద్రపరుచుకోండి. మెసేజ్‌లు, లింక్‌లు, పాప్ అప్స్‌ని స్క్రీన్‌షాట్‌లు తీసుకోండి.

ట్రాన్సాక్షన్ ఐడీలు, యూటీఆర్ నంబర్లు, కాల్ లాగ్స్ సేవ్ చేయండి.

వాట్సప్‌లో లింక్డ్ డివైజెస్ చెక్ చేసుకోండి.

ఒకవేళ తెలియని డివైజ్‌లతో లింక్ అయి ఉంటే వెంటనే తొలగించండి.

గూగుల్ క్రోమ్‌ను లేటెస్ట్ వెర్షన్‌కు అప్‌డేట్ చేయండి.

ఈ-మెయిల్, బ్యాంకింగ్, సోషల్ మీడియా పాస్‌వర్డ్స్ మార్చుకోండి.

ఒకవేళ నగదు సంబంధిత లావాదేవీలు జరిగితే మీ బ్యాంకు/పేమెంట్ యాప్‌నకు సమాచారం ఇవ్వండి

### జాగ్రత్తలివీ..

క్రోమ్, అన్ని యాప్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయండి.

ఓటీపీ, పిన్, సీవీవీ, వాట్సప్ కోడ్‌లను ఎవరికీ చెప్పొద్దు.

తెలియని లేదా అత్యవసరంగా అనిపించే లింక్‌లపై క్లిక్ చేయొద్దు.

వాట్సప్‌లో టూ స్టెప్ వెరిఫికేషన్ ప్రారంభించండి.

తెలియని వెబ్‌సైట్లలో లాగిన్ కావొద్దు.

# ఆ రెండు పార్టీలు పాలమూరుకు ద్రోహం చేశాయి

మొదటిపేజీ తరువాయి
1974లో బచావత్ ట్రైబ్యునల్ 17 టీఎంసీలు జూరాలకు సుమోటోగా కేటాయించింది. కానీ, బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపులను పట్టించుకున్నవారే లేరు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టుల పరిస్థితిపై పూర్తి అధ్యయనం చేశాం. పాలమూరు జిల్లాకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించాం. చంద్రబాబు పెండింగ్ పెట్టిన ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాం. పాలమూరు జిల్లాలో ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లిచ్చాం. భూ గర్భజలాల ద్వారా మరో లక్షన్నర ఎకరాల ఆయకట్టు వచ్చింది. పాలమూరు జిల్లాకు 170 టీఎంసీలు తీసుకెళ్లాలన్నది బీఆర్ఎస్ సర్కారు వ్యూహం.

### కాంగ్రెస్ ప్రభుత్వం.. సర్వభ్రష్ట ప్రభుత్వం

"పాలమూరు జిల్లాలో చెరువుల లెక్కలు తీసి కేంద్రానికి సమర్పించాం. చంద్రబాబు మాటలు విని కేంద్రంలోని భాజపా ప్రభుత్వం మమ్మల్ని ఇబ్బంది పెట్టింది. భాజపా ప్రభుత్వం మొదటి నుంచి మాకు శనిలా దాపురించింది. ఎంత దద్దమ్మ ప్రభుత్వం అయినా పాత ప్రాజెక్టులను కొనసాగించాలి కదా. రెండేళ్లయినా పాలమూరు ప్రాజెక్టులో తట్టెడు మట్టయినా తీయలేదు. ఎంత సేపూ భూములు అమ్ముకుందామనే యావలోనే ఉంటే ఎలా? రాష్ట్రానికి వచ్చే నీళ్లను కూడా కాపాడలేని ఇదేమి దద్దమ్మ ప్రభుత్వం. కేవలం 40 టీఎంసీలు చాలని కేంద్రానికి ఎలా లేఖ రాస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల మధ్య ఎండగడతాం. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామ గ్రామాన ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం. భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం.. సభలకు నేనూ వస్తా. ఈ ప్రభుత్వానికి కావాల్సినంత సమయం ఇచ్చాం. ఇకపై మౌనంగా ఉండేది లేదు.. పాలమూరుపై కేంద్రాన్ని ఎండగడతాం.. పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం నోరుమూసుకుని ఉంటే.. మేమైనా పూనుకోవాలి కదా. కళ్లముందే ఇంత మోసం జరుగుతుంటే కేసీఆర్ మౌనంగా ఉంటారా? అందుకే నేనే స్వయంగా రంగంలోకి దిగాలని నిర్ణయం తీసుకున్నా. ఇవాళ్టి వరకూ ఒక కథ..రేపటి నుంచి మరో కథ. తెలంగాణ కోసం ఎందాకైనా పోరాడతాం.. ఎలాంటి మొహమాటాలు ఉండవు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. సర్వభ్రష్ట ప్రభుత్వం" అని కేసీఆర్ విమర్శించారు.

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తే..
# నీటివాటాలపై చర్చిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
కృష్ణా జలాల్లో సగం వాటా కావాలని కేసీఆర్ అడగలేదు. కృష్ణా, గోదావరి జలాల వాటాపై జనవరి 2 నుంచి అసెంబ్లీలో చర్చిద్దాం. కేసీఆర్, కేటీఆర్ ఆర్థిక ఉగ్రవాదులు. అసెంబ్లీ సమావేశాలకు రావాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత బయటకు రావడాన్ని స్వాగతిస్తున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

### కుటుంబ సభ్యులతోనే కేసీఆర్‌కు ప్రమాదం..

"గతంతో పాటు భవిష్యత్తు ప్రణాళికపై చర్చలో కేసీఆర్ పాల్గొనాలి. కేసీఆర్ వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిదిద్దుకుంటూ వస్తున్నాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే మీ పాలన, మా పాలనపై చర్చిద్దాం. చర్చిద్దామంటే కేసీఆర్ ముఖం చాటేస్తున్నారు. కేటీఆర్, హరీశ్‌రావు కలిసి కేసీఆర్‌ను నిర్బంధించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై అనుమానాలుంటే నిజనిర్ధారణ కమిటీ వేస్తాం. ఆయన వయసుకు తగిన మాటలు మాట్లాడలేదు. కేసీఆర్ తమలపాకుతో కొడితే.. నేను తలుపు చెక్కతో కొట్టే రకం. ఇప్పుడు కూడా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరు. ఆయనకు బయటి వాళ్లతో ఎలాంటి ప్రమాదం లేదు.. కుటుంబ సభ్యులతోనే ప్రమాదం. పార్టీని ఆధీనంలోకి తీసుకునేందుకు కేటీఆర్, హరీశ్‌రావు పోటీ పడుతున్నారు. పార్టీని టేకోవర్ చేస్తే ఒక్కసారిగా హరీశ్‌రావుకు రూ.5వేల కోట్లు వస్తాయి. అసెంబ్లీకి రావాలని కేసీఆర్‌కు సూచన చేస్తున్నా.. సవాల్ చేయడం లేదు. సభకు వస్తే ఆయన గౌరవానికి ఎలాంటి భంగం ఉండదు.. నాది హామీ. ఎవరైనా భంగం కలిగిస్తే చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విన్నవిస్తా. బహిరంగ సభల కంటే అసెంబ్లీలోనే సమగ్రంగా చర్చిద్దాం. ప్రాజెక్టుల విషయంలో ఎన్‌డీఎస్‌ఏ సూచనలతోనే ముందుకెళ్తున్నాం. సాంకేతిక నిపుణుల కమిటీ సలహాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయి" అని సీఎం అన్నారు.

# జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఉపయోగం లేదు

## - పాత పద్ధతిలోనే ఉపాధి హామీ కొనసాగాలి
## - సిపిఎం నేత బివి రాఘవులు డిమాండ్

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఎటువంటి ఉపయోగమూ లేదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. గతంలో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చారని కేంద్ర ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. దీనిలో కార్మికులకు గానీ, రాష్ట్రాలకు గానీ ఎటువంటి హక్కులూ లేవన్నారు. గతంలో కనీసం 100 రోజులు పని పేరుతో 50 రోజులన్నా కార్మికులకు ఉపాధి లభించేదని.. ఇప్పుడు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఉండేలా చేశారని విమర్శించారు. ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు ఆటంకమని చెబుతున్నారని..

అలాంటిదేమీ లేదని అనేక నివేదికలు, పరిశోధనలు బయటపెట్టాయని రాఘవులు తెలిపారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల శ్రమను కార్పొరేట్లు దోచుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుం దన్నారు. పథకంలో నిధుల వాటా గతంలో కేంద్రానికి 90 శాతం రాష్ట్రానికి 10 శాతం వాటా ఉండేదని.. కానీ, ఇప్పుడు 60:40 శాతంగా మార్చి, రాష్ట్రాలపై భారం మోపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తీరును ఎండగట్టారాయన. ఆకలిచావులు, వలసలు నివారించేందుకు ఉపయోగపడిన ఈ చట్టాన్ని రద్దు చేయడం వల్ల మళ్లీ ఆకలిచావులు పెరిగే ప్రమాదం ఉందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. పథకానికి నిధుల కేటాయింపు డిమాండ్‌ను బట్టి కాకుండా.. రాజకీయ అవసరాలకు తగిన విధంగా కేటాయించేలా నిబంధనలు రూపొందించారని రాఘవులు విమర్శించారు. గతంలో కేంద్రం ముందుగానే నిధులు ఇచ్చేదని.. ఇప్పుడు పనిచేసిన తరువాత బిల్లు ఇచ్చేలా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఉపాధి కల్పనలో ఆలస్యమయితే గతంలో కేంద్రమే పెనాల్టీ చెల్లించేదని.. ఇప్పుడు ఆ బాధ్యతను రాష్ట్రం మీదకు నెట్టేశారని వివరించారు. ఈ అంశంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి మాట్లాడటం లేదని, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా గట్టిగా ప్రశ్నించడం లేదని రాఘవులు విమర్శించారు. సెలక్టు కమిటీకి పంపించాలని చెప్పి వైసీపీ చేతులు ముడుచుకు కూర్చుందని.. ఈ రెండు పార్టీలు మోడీని చూసి భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు మోడీతో అనుసరిస్తున్న తీరువల్ల రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లుతుందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమకు అనువుగా ఉండేలా పారిశ్రామిక పాలసీని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్, ఎలక్ట్రానిక్స్ సిటీ నిర్మించాలన్నారు. అక్కడ పరిశ్రమలకు అనువైన వాతావరణం కూడా ఉందని చెప్పారు.

# బంగ్లాలో హిందువులపై నరమేధం ఈ ఘటనలపై మౌనం వహించరాదు

## ఎక్స్ వేదికగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆందోళన

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై భారతదేశం అంతటా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనలు మానవ హక్కుల ఉల్లంఘనగా భావిస్తూ వివిధ వర్గాలు గట్టిగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజల నుంచి రాజకీయ నాయకుల వరకు పలువురు ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నారు. హిందువులపై జరుగుతున్న హింసను అరికట్టాలని, బాధితులకు రక్షణ కల్పించాలనే డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న ఘటనలను తప్పుబట్టారు. అక్కడ హిందువులపై జరుగుతున్న దాడులను 'నరమేధం'గా అభివర్ణిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న నరమేధంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం హిందువుల మీద జరుగుతున్న దాడులు నరమేధాన్ని ఖండించని వారు భారతీయులేనా? అని ప్రశ్నించారు. ఈ దాడులపై ఖండించని వారికి రాజకీయ పార్టీలకు భారతదేశంలో ఉండే నైతిక హక్కు ఉందా? అని నిలదీశారు. వీటిని ఖండించలేని వారిని మనమే దేశం నుంచి బహిష్కరిస్తామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. మొత్తంగా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశం భారత దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనలపై మౌనం వహించడం దేశానికి, మానవత్వానికి ద్రోహమని విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో భావోద్వేగాలను రేకెత్తిస్తున్నాయి.

# రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు ఫీజుల వసూళ్లపై నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడంతో పాటు సిబ్బంది పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు చేశారు.

# 'కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా?'

మొదటిపేజీ తరువాయి
కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా? అని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ 12 ఏళ్ల పాలనపై రాష్ట్రంలోని మా రెండేళ్ల పాలనై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరాఉ. రాష్ట్ర అభివ ృద్ధికి కిషన్‌రెడ్డి మోకాలు అడ్డుతున్నారని, మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణలను కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని మహేష్‌గౌడ్ మండిపడ్డారు. తాము ఇచ్చిన హామీల్లో మెజార్టీ హామీలను నెరవేర్చామన్నారు మహేష్‌గౌడ్.

### కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమే..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమేనన్నారు మహేష్ గౌడ్. కేసీఆర్, హరీష్ చేసిన తప్పిదాల వల్లే నదీజాలల సమస్యలు వచ్చాయన్నారు. వ ృథా ప్రాజెక్టుల కోసం కేసీఆర్ అనవరసరప ఖర్చు చేశాడని, తాము కేసీఆర్ అసెంబ్లీకి రావాలని కోరుకుంటన్నామన్నారు. అప్పులపై కేసీఆర్ ఏం సంజాయిషీ ఇస్తారో చూద్దామన్నారు. ప్రతిపక్షాలు ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో తాము 70 శాతం సీట్లు గెలిచామని, మరి బీఆర్ఎస్ ఎక్కడుంది?అని ప్రశ్నించారు మహేష్ గౌడ్.

# ఎస్ఎల్‌బీసీ, దిండి ప్రాజెక్టులు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు?

మొదటిపేజీ తరువాయి
పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్.. పాలమూరు, ఎస్ఎల్‌బీసీ, దిండి ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని తెలంగాణ నీటిపారుదలశాఖ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి కేసీఆర్ చేసిన విమర్శలపై మంత్రి ఉత్తమ్ స్పందించారు.

"పాలమూరు, దిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల ప్రజలు కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో అవాస్తవాలు చెప్పడం పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్‌కు తగదు. రూ.లక్షల కోట్లు అప్పులు తెచ్చినా.. ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. కృష్ణా జలాలు కాపాడుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా ముందుకెళ్తోంది. కృష్ణా జలాల విషయంలో పాలమూరు, నల్గొండ జిల్లాలకు అన్యాయం చేసింది కేసీఆరే. రాష్ట్ర ఏర్పాటుకు ముందున్న పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు? తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కేసీఆర్.. రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోవడానికి కారణం కేసీఆర్. కూలిపోయిన ప్రాజెక్టులు కట్టి ఇప్పుడు ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నారు. కాళేశ్వరం నిర్మాణ తీరును నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, సుప్రీంకోర్టు జడ్జి కూడా తప్పుబట్టారు. కమీషన్ల కోసమే ఆ ప్రాజెక్టు అంచనాలు పెంచారు" అని మంత్రి ఉత్తమ్ విమర్శనాస్త్రాలు సంధించారు.

# ఆరు గ్యారంటీల అమలు పట్టించుకున్నారా? సోనియాకు కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

మొదటిపేజీ తరువాయి
మళ్లీ ఇప్పుడు విజన్ డాక్యుమెంట్ పేరిట కొత్త హామీలు ఇస్తున్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన గ్యారంటీలను గాలికొదిలేశారా? ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన 420 హామీలను మూసీ నదిలో కలిపేశారా? గాంధీభవన్‌లో పాతరేశారా? తెలంగాణ ప్రజలకు తెలియజేయాలి.

ఇప్పటికైనా కొత్త ఊహలు, కొత్త ఆశలు, కొత్త హామీలు కల్పించే ముందు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. లేదంటే మీరు ప్రయోగించిన అభయహస్తమే ప్రజల ఆగ్రహం రూపంలో మీ పాలిట భస్మాసుర హస్తమై అధికారానికి దూరం చేస్తుంది. తెలంగాణ ప్రజలు మీకు తగిన గుణపాఠం చెబుతారు" అని కిషన్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

# కోడలితో అక్రమ సంబంధం..

మొదటిపేజీ తరువాయి
జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన అంజయ్య (36)కు 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. అంజయ్య తన పొలం పనులు చూసుకుంటూ.. ఉపాధి నిమిత్తం 2017 విదేశాలకు వెళ్లి తిరిగి 2019లో స్వగ్రామానికి వచ్చాడు. ఇంటికి వచ్చినప్పటి నుంచి తండ్రి లచ్చయ్య, తన భార్య సాన్నిహిత్యాన్ని గమనించి అంజయ్య ఇద్దరినీ మందలించాడు. ప్రవర్తన మార్చుకోవాలని తన హెచ్చరించాడు. అయినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ఇదే విషయాన్ని కొందరి బంధువుల వద్ద చెప్పుకొని బాధపడ్డాడు.

అక్రమ సంబంధానికి కుమారుడు అడ్డువస్తున్నాడని భావించిన లచ్చయ్య, కోడలితో కలిసి మూడు నెలల కిందట ఓ మంత్రగాడి వద్దకు వెళ్లి మందు పెట్టి చంపాలని నిర్ణయించుకున్నారు. ఒక వేళ అంజయ్య అనారోగ్యానికి గురైతే అతనికి సేవ చేయాల్సి వస్తుందని భావించి ఆ పథకం విరమించుకున్నారు. నెల రోజుల క్రితం లచ్చయ్య తనకు తెలిసిన మధ్యవర్తి అయిన కొలిపాక రవితో.. అంజయ్యను హత్య చేయాలని చెప్పాడు. రవి తనకు తెలిసిన ఉప్పరపల్లి కోటేశ్వర్, అతని స్నేహితుడు మహ్మద్ అబ్రార్‌తో రూ.3 లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. వాయిదాల పద్ధతిలో లచ్చయ్య రూ.1.25 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చాడు. నెల రోజుల నుంచి కోటేశ్వర్, అబ్రార్‌లు అంజయ్యతో పరిచయం పెంచుకొని రోజూ మద్యం సేవించేవారు.

ఈనెల 2న కోటేశ్వర్, అబ్రార్, రవిలు అంజయ్యను ఊరి శివారులోని కెనాల్ వద్దకు తీసుకెళ్లి మద్యం తాగించారు. తరువాత గొంతు నులిమి చంపి మృతదేహాన్ని కెనాల్‌లో పడేశారు. అంజయ్య కనిపించడం లేదని భార్య, తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 5న అంజయ్య మృతదేహాన్ని కాలువలో గుర్తించారు. ప్రమాదవశాత్తూ కాలువలో పడిపోయి మృతి చెందినట్టు నిందితులు నమ్మించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సాంకేతిక ఆధారాలతో విచారణ చేపట్టారు. సుపారీ కింద మిగిలిన రూ.1.75లక్షలు తీసుకోవడానికి నిందితులు లచ్చయ్య ఇంటికి రాగా.. పోలీసులు వారి కదలికలను గుర్తించి పట్టుకున్నారు. పోలీసులు తమదైన శైలిలో విచారించగా నేరం ఒప్పుకున్నారు. నిందితులైన తండ్రి లచ్చయ్య, అంజయ్య భార్య, కోటేశ్వర్, అబ్రార్, రవిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి
సజ్జనార్ పర్యవేక్షణలో 9 మంది సభ్యులను నియమించారు.

సిద్దిపేట సీపీ ఎస్ఎమ్ విజయ్‌కుమార్(ఐపీఎస్), రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా(ఐపీఎస్), మాదాపూర్ డీసీపీ రితిరాజ్(ఐపీఎస్), మహేశ్వరం డీసీపీ కె.నారాయణరెడ్డి(ఐపీఎస్), గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ ఎం. రవీందర్ రెడ్డి, రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ కేఎస్ రావు, ఫోన్ ట్యాపింగ్ కేస్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి, టీజీ న్యాబ్ డీఎస్పీ జీహెచ్ శ్రీధర్, హెచ్ఎంఆర్ఎల్ డీఎస్పీ నాగేందర్ రావును సభ్యులుగా నియమించారు. ఉన్నతస్థాయిలో ప్రొఫెషనల్ ఇన్వెస్టిగేషన్ చేసి పటిష్టమైన చార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు.

ఈ క్రమంలో ఆదివారం (డిసెంబర్ 21) పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ కీలక సమావేశం నిర్వహించింది. ఇటీవల ఏర్పాటైన సిట్ అధికారులతో సీపీ సజ్జనార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించాలని నిర్ణయించారు.

## ఆర్మీ అధికారి ఇంట్లో రూ.2 కోట్లు.. లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు




**న్యూఢిల్లీ, కరపత్రం ప్రతినిధి ప్రత్యేక డిసెంబర్ 21:**
డిపార్ట్మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్స్ లో పనిచేస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మను లంచం తీసుకుంటుండగా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించగా రూ.2 కోట్లకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థల నుంచి లంచాలు తీసుకుంటున్నారనే ఆరోపణలపై సీబీఐ ఈ చర్యలు చేపట్టింది. ఢిల్లీ, బెంగళూరులలోని దీపక్ సన్నిహితుల ఇళ్లలో కూడా తనిఖీలు జరుగుతున్నాయి.

## రైల్వే ఛార్జీల పెంపు.. ఈనెల 26 నుంచి అమల్లోకి..!

**కరపత్రం ప్రతినిధి ఢిల్లీ, డిసెంబర్ 21,2025**



టికెట్ ధరలను పెంచుతూ భారతీయ రైల్వేశాఖ ప్రకటన చేసింది . ఇవి డిసెంబరు 26 నుంచి అమల్లోకి రానున్నాయి. పెరుగుతున్న ఖర్చులను బ్యాలెన్స్ చేస్తూనే.. ఎక్కువ మంది ప్రయాణికులకు రైల్వే సేవలను చేరువ చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.
తాజా మార్పుల ప్రకారం.. లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీల కంటే తక్కువ దూరం ప్రయాణికులకు ఎలాంటి ఛార్జీలు పెంచలేదు. అంతకంటే ఎక్కువ దూరం వెళ్లే.. ఆర్డినరీ క్లాస్ రైలు టికెట్ ధర కిలోమీటరకు 1 పైసా చొప్పున పెంచింది. మెయిల్/ఎక్స్‌ప్రెస్ ఏసీ, నాన్-ఏసీ రైళ్లలో కిలోమీటరకు 2 పైసలు చొప్పున ఛార్జీలు పెంచింది. ఇక నాన్-ఏసీ ట్రైన్‌లో 500 కి.మీ దూరం ప్రయాణించే వారు అదనంగా రూ.10 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల 26 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులతో రైల్వేకు దాదాపు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని రైల్వేశాఖ అంచనా వేస్తోంది.

## వెలిగుడ్డు అపోహలకు చెక్ పెట్టిన ఎఫ్ఎస్ఎస్ఏఐ

**కరపత్రం ప్రతినిధి ఢిల్లీ డిసెంబర్ 21, 2025**



గుడ్లను క్యాన్సర్ ముప్పునకు ముడి పెడుతూ సామాజిక మాధ్యమాల్లో పలు వార్తలు చక్కర్లు కొడుతుండటంపై భారత ఆహార భద్రత, ప్రమాణాల అథారిటీ(ఎఫ్ఎస్ఎస్ఏఐ) స్పందించింది. అవన్నీ తప్పు దోవపట్టించే వార్తలని స్పష్టంచేసింది. దేశంలో లభ్యమవుతోన్న గుడ్లు సురక్షితమైనవని శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. గుడ్లల్లో క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నాయని చెప్పేందుకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పేర్కొంది.
2011లో తీసుకువచ్చిన ఆహార భద్రత నిబం ధనల ప్రకారం.. పౌల్ట్రీ, గుడ్ల ఉత్పత్తి జరిగే అన్ని దశల్లో నైట్రోఫ్యూరాన్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్ల డించింది. భారతదేశంలో నియంత్రణ ప్రమా ణాలు అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉన్నాయని పేర్కొంది.

## గాదె ఇన్నారెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం



భారత్ బచావో ప్రధాన కార్యదర్శి, సామాజిక కార్యకర్త గాదె ఇన్నారెడ్డిపై ఎన్ ఐ ఏ పోలీసులు అక్రమ కేసు బనాయించి అరెస్టు చేయడాన్ని పూర్వ విప్లవ విద్యార్థి వేదిక , కన్వీనర్,సాంబమూర్తి. కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండిస్తోంది. కామ్రేడ్ కట్టా రామచంద్రా రెడ్డి అంత్య క్రియల సందర్భ?ంగా ఇన్నయ్య మాట్లాడిన మాటల ఆధారంగా ఆయనపై కేసు బనాయించడం అప్రజాస్వామికం.కట్టా రామచంద్రా రెడ్డిది ఎన్ కౌంటర్ కాదని, అతన్ని పట్టుకొని హత్య చేశారనే అనుమానాలను ఇన్నయ్య వ్యక్తం చేశారు. ఇలాంటి ఫేక్ ఎన్ కౌంటర్ల తీరును ఇన్నయ్య తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడిన మాటల ఆధారంగా క్రూరమైన, రాజ్యాంగ విరుద్ధమైన ఉపా కేసు బనాయించడం బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు చేసిన కుట్రనే. ఇది భావప్రకటనా స్వేచ్ఛపై దాడిగానే మేము భావిస్తున్నాం.ఇన్నయ్య నడుపుతున్న మన ఇల్లు అనే అనాథాశ్రమంలోకి పదుల సంఖ్యలో పోలీసులు ప్రవేశించడం, ఆశ్రమం చుట్టూ పోలీసులను మోహరించడం, ఆశ్రమంలో ఉన్న పిల్లలను, గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రతి ఒక్కరూ ఖండిచాల్సిన చర్య. ఈ అప్రజాస్వామిక చర్యలను ప్రజాస్వామికవాదులందరూ ఖండించాలని, ఇన్నయ్య అరెస్టును వ్యతిరేకించాలని కోరుతున్నాం. ఆయన విడుదలకై రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# కోరుట్లలో వైభవంగా ముగిసిన లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్

**కొండబత్తిని అమర్‌నాథ్, కోరుట్ల ప్రతినిధి**

### ప్రజాకవి జయరాజ్ కవితా గానంతో భావోద్వేగానికి లోనైన సభికులు



లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320G, ప్రాంతం-VII, 2025–%26 సంవత్సరానికి సంబంధించిన ప్రాంతీయ సదస్సు ఆదివారం (డిసెంబర్ 21, 2025) కోరుట్ల పట్టణంలోని జీజీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించబడింది.
లయనిజం యొక్క మూల సూత్రమైన సేవే లక్ష్యం అనే భావనకు ప్రతీకగా ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసిందని లయన్స్ క్లబ్ ప్రాంతీయ సమావేశం చైర్‌పర్సన్ మంచాల జగన్ తెలిపారు.
ఈ కార్యక్రమానికి ప్రాంతీయ చైర్‌పర్సన్ లయన్ గుంటుక సురేష్‌బాబు ఎం.జే.ఎఫ్. అధ్యక్షత వహించగా, ప్రాంతపు ఫస్ట్ లయన్ లేడీ లయన్ గుంటుక ప్రసన్న రాణి ఎం.జే.ఎఫ్. దీప ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రజాకవి, కాళోజీ సాహితీ పురస్కార గ్రహీత శ్రీ జయరాజ్ గారు తన కవితా గానంతో సభను భావోద్వేగపూరితంగా మార్చారు.
సమాజ సమస్యలు, మానవ సంబంధాలు, సేవా విలువలను ప్రతిబింబించే ఆయన కవితలు లయనిజం తత్వానికి అద్దం పట్టినట్లుగా నిలిచాయి.

**ఈ సందర్భంగా అతిథులుగా**

- **ఎల్.ఎన్. నాదిపెల్లి వెంకటేశ్వర రావు పి.ఎం.జే.ఎఫ్. (మాజీ జిల్లా గవర్నర్),**
- **లయన్ మోర బద్రేశం పి.ఎం.జే.ఎఫ్. (ప్రథమ ఉప జిల్లా గవర్నర్),**
- **లయన్ గుంటుక చంద్రప్రకాశ్ పి.ఎం.జే.ఎఫ్. (ద్వితీయ ఉప జిల్లా గవర్నర్),**
- **లయన్ అనంతుల శివప్రసాద్ పి.ఎం.జే.ఎఫ్. (మాజీ జిల్లా గవర్నర్, ప్రాంతీయ సలహాదారు)**
- **హాజరై లయన్స్ ఉద్యమం సేవా ప్రస్థానాన్ని కొనియాడారు.**

**అలాగే జిల్లా క్యాబినెట్ కార్యదర్శి**

- **ఎల్.ఎన్. సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి ఎం.జే.ఎఫ్.,**
- **జిల్లా క్యాబినెట్ ఖజానాదారు ఎల్.ఎన్. గాలిపెల్లి వెంకట్,**
- **జిల్లా కార్యదర్శి ఎల్.ఎన్. అడెపు మధు ఎం.జే.ఎఫ్.,**
- **జిల్లా సమన్వయకర్త (లయన్స్ క్వెస్ట్) ఎల్.ఎన్. పోతని ప్రవీణ్‌కుమార్ ఎం.జే.ఎఫ్.,**
- **జిల్లా ప్రధాన సమన్వయకర్త ఎల్.ఎన్. డా. జి. దిలీప్‌రావు పి.ఎం.జే.ఎఫ్.**

తమ ప్రసంగాల్లో లయనిజం ద్వారా జరిగే సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు.

**ఇంకా జోన్ చైర్‌పర్సన్లు, అడ్వైజరీ కమిటీ సభ్యులు,**

- **ప్రాంతీయ కార్యదర్శి ఎల్.ఎన్. కుందారపు మహేందర్,**
- **ప్రాంతీయ సమావేశం సహ-చైర్‌పర్సన్ ఎల్.ఎన్. అన్నం అనిల్,**
- **ప్రాంతీయ సమావేశం ఖజానాదారు ఎల్.ఎన్. కొమ్ముల జగపతి రెడ్డి**

**సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.**

ఈ సందర్భంగా ప్రాంతీయ చైర్‌పర్సన్ లయన్ గుంటుక సురేష్ మాట్లాడుతూ
"లయనిజం అనేది కేవలం ఒక సంస్థ కాదు, అది ఒక సేవా జీవన విధానం.
అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడం, సమాజంలో మార్పుకు నాంది పలకడం లయన్స్ లక్ష్యం.
ఈ ప్రాంతీయ సదస్సు ద్వారా సభ్యుల ఐక్యత, సేవా సంకల్పం మరింత బలపడింది"
అని తెలిపారు.

భ్యానర్ ప్రదర్శనలో ప్రథమ బహుమతి లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ గెలుచుకుంది. వీరు బోనాలు పోతురాజుల వేషధారణతో ఆకట్టుకున్నారు.
ద్వితీయ బహుమతి లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ మహిళా క్లబ్ గెలుచుకుంది. వీరు వందేమాతరం గీతం 150 సంవత్సరాల ఉత్సవాలను జాతీయ జెండాతో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

# విప్లవోద్యమ తార పాణిగ్రహి ..!!



రంగమెటీయా కొండల్లో పాణిగ్రాహి చిందించిన ఆ నెత్తురు తూర్పు దిక్కున సింధూరమై నేటికియాభైఅరు సంవత్సరాలు గడిచిన. విప్లవస్ఫూర్తితో చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయిన శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటాల్లో కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి ఆట, పాట, మాటలు తూటాలై పేలి విప్లవపోరాట చరిత్రలో నిలిచిపోయాయి పెన్నూ గన్నూ ఏకం చేసి ఉద్యమించిన విప్లవ వీరుడుయన. ప్రజా కవిగా ప్రజా కళాకారుడుగా విప్లవ సాంస్కృతికోద్యమ యోధునిగా వీరోచిత కర్తవ్యంతో ప్రజాఉద్యమంలో నిర్వహించిన పాత్ర నేటికీ కొనసాగుతూనే ఉంది 1969 డిసెంబర్ 22న శ్రీకాకుళం జిల్లా మదసరి రంగమెటీయా కొండల్లో సుబ్బారావు పాణి గ్రహిని బూటకపు ఎన్ కౌంటర్ లో ఆనాటి కాంగ్రెస్ నియంత పాలకులు అమానుషంగా కాల్చిచంపారు. పూజారి ఇంటిలో పుట్టి పెరిగిన పాణిగ్రాహి ఉద్యమ అవసరాల రీత్యా బొడ్డపాడులో దేవాలయ పూజారిగా ఉంటూ మూడ నమ్మకాలకు వ్యతిరేకంగా బోధనలు చేసేశారు. రాజకీయాలు చెప్పేవారు. అయన చదువు హైస్కూలు తోనే ఆగిపోయినా ఇంగ్లీషు, ఒరియా, హిందీ, బెంగాలీ భాషలు మాట్లాడే వారు. తెలుగు, ఒరియాలలో గేయాలు రాశారు. బతుకు తెరువుకి బెంగాల్ లోని ఖర్గపూర్ వెళ్లిన పాణిగ్రహి 1957లో ప్లీడరుగారి అబ్బాయి, మిత్రద్రోహి, జ్ఞానయోగి, ఏదిసత్యం, ఏది అసత్యం, మొదలు నాటికలు రాసి నటించి ప్రదర్శించారు.
1960నుండిప్రజాఉద్యమాలకు అంకితమయ్యారు. రిక్షావాలా, కుంకుమరేఖ, ఎండమావులు, విముక్తి, పుణ్యస్థలి లాంటి నాటికలు కాలచక్రం అనే నాటకం రాసి ఉద్యమప్రాంతాల్లో ప్రదర్శించారు. 1969లో ఊపందుకున్న విప్లవోద్యమంతో మమేకమై ప్రజాపోరాటాలలో పాల్గొన్నారు. పక్షవాతానికి గుర్తేనా అస్వస్థతతోనే పోరాటానికి నాయకత్వం వహించారు. పాణిగ్రాహి విప్లవకళాకారుడు ప్రజాఉద్యమాలతో సానబెట్టి జానపద కళారూపాలను జానపథ పోరాట ఆయు ధాలుగా పీడిత ప్రజలకు అందించారు భయం భయం బానిసలను ఎరుపు మయం మానిసులను చేసి కదన కవాతు చేయించారు. ఆయన హరిక థలు శ్రీకాకుళం గిరికథ, బుర్రకథ వ్యాడల్, బూజు దులిపే కుర్రకథలు జాముకు కథలు, ధనిక వర్గ దోపిడి కథలుపై ఆయన ఆట కత్తుల కోలాటం పాట పోరాట ప్రభంజనం ఆయన మాట ఊరికే ఉత్తుంగ జలపాతం ఎరుపంటే కొందరికి భయం భయం / పసిపిల్లలు వారికన్న నయం నయం /ఎరూపులోనే మెరుపుంది పోరాడే శక్తుంది / శ్రమజీవుల హక్కులకై ఎలుగెత్తే అరువుంది./ దిక్కుము క్కులేని జనం ఒక్కొక్కరు అగ్ని కణం / సీట్లమీద కూర్చుండే మంత్రులారా ఖబర్దార్/ కష్టజీవులం మేము కమ్యూనిస్టులం/ అవునన్నా కాదన్నా అదే యిస్తులం / అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతినా పలేరు/ అరెస్టులను సాగించి ప్రజాశక్తినడ్డలేరు /ఏదేశంలో ఎక్కడేనా దోచుకు తినేవారు మిగిలేరా ఎప్పుడైనా అంటూ ప్రజా కళారూపాలకు విప్లవ రాజకీయాలను మేళవించి పీడిత ప్రజలకు కొత్త ఊపి రులుపోసి వారినిపీడకవర్గాల గుండెల్లో డైన మైట్లగా మార్చిన శ్రీకాకుళం గిరిజన పోరాటాగ్ని జ్వాల పాణగ్రహి కవి రచయిత, నటుడు, ప్రయోక్త కళాకారుడు, గొప్ప ఉపన్యాసకుడు, వైష్ణవ కమ్యూనిస్టు కార్యకర్త పాణిగ్రహి. ఈ విప్లవాగ్నులు ఎచటవని అడిగితే శ్రీకాకుళం వైపు చూడమని చెప్పాలని ప్రపంచ దృష్టిని ఆకర్షించిన కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి జీవితం విప్లవోద్యమంలో ఒక అరుణ రేఖ ఆయన ఒక అరుణతార కత్తిని కలం చేసి కలాన్ని ఉద్యమ బలంగా మలిచి నెత్తూరు చాళ్ళపోస్తూ సాగిన జీవితం ఆదర్శవంతమైన కృషి విప్లవోద్యమంలో సాంస్కృతికోద్యమంలో ఆయనొక మార్గదర్శి.
విప్లవోద్యమ శ్రేణులు సాంస్కృతి కోద్యమ కార్యకర్తలకు సుబ్బారావు పాణిగ్రాహి ఆదర్శప్రాయం పాణిగ్రాహి విప్లవసాంస్కృతిక వారసత్వాన్ని ముందుకు తీసుకపోవాల్సిన అవసరం ఉంది.

**తాటిపాముల రామాచారి**



## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మంచిర్యాల జిల్లా డిసెంబర్ 21 (కరపత్రం ప్రతినిధి ):**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లాలోని మందమర్రి పట్టణంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే వచ్చే ఎన్నికల్లో ఆయన తప్పకుండా ముఖ్యమంత్రిగా పదవి చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమాన సంఘం సభ్యులు దుర్గం నాగేష్ నేత, షేక్ అజీమొద్దీన్, సుద్దాల ప్రభుదేవ్, నది పాట రాజ్‌కుమార్, కవి రాజ్ సుందర్, జావిద్ పాషా, లోబో చింటూ, అజయ్, షారూక్ తదితరులు పాల్గొన్నారు.

## రాచపల్లి గ్రామపంచాయతీ మొదటి వార్డు అభ్యర్థి మాకు అశోక్ ఏకగ్రీవం.

**కరపత్రం ప్రతినిధి ఇల్లంతకుంట డిసెంబర్ 21,2025**



రాచపల్లి గ్రామపంచాయతీ మొదటి వార్డు అభ్యర్థిగా మాకు అశోకు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నన్ను ఏకగ్రీవంగా ఎన్నికచేసిన వార్డు ప్రజలకు ఓటర్లకు మరియు మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను నా మీద పెట్టుకున్న ఆశలని వమ్ము చేయనని ప్రమాణ పూర్వకంగా తెలియజేస్తున్నాను రాచపల్లి గ్రామపంచాయతీలో ఒకటో వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతాను. ఒకటో వార్డులో అసంపూర్ణంగా మిగిలిపోయిన గ్రామపంచాయతీని పునర్మిస్తానని హామీ ఇస్తున్నాను. ఒకటో వార్డులో ఉన్నటువంటి వేణుగోపాల స్వామి టెంపుల్ ను అంగరంగ వైభవంగా సుందరంగా తీర్చిదిద్దుతానని వార్డు సభ్యులకు మాట ఇస్తున్నాను. అట్లాగే ఒకటో వార్డులో మిగిలిపోయిన సైడ్ డ్రైనేజీలు,విద్యుత్ దీపాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తానని ప్రమాణ పూర్వకంగా తెలియజేస్తున్నాను. అట్లాగే డిసెంబర్ 22వ తేదీన ప్రమాణస్వీకారం చేస్తున్నాను కాబట్టి ఒకటో వార్డు ప్రజలందరూ పాల్గొనవలసిందిగా పిలుపునిస్తున్నాను ఒకటవ వార్డు అభివృద్ధిలో నాకు తోడ్పాటున అందిస్తారని ఆశిస్తున్నాను.

## పోలియో డ్రాప్స్ తో పోలియో నివారణ: ఎమ్మెల్యే నల్లమిల్లి



**కరపత్రం ప్రతినిధి తూ.గో.జిల్లా (అనపర్తి/రామవరం):** ఐదేళ్ళ లోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించడం వలన పోలియో నిర్మూలించ వచ్చని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృషా?రెడ్డి అన్నారు. ఆదివారం అనపర్తి మండలం రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నల్లమిల్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గిరడా గంగాభవాని(రామవరం)గొల్లు హేమ తులసి(కుతుకులూరు), నల్లమిల్లి గోపాలక ృషా?రెడ్డి, చింతా సురేష్ రెడ్డి, వైద్యులు, అంగన్వాడీలు, ఏఎన్ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలనకు దోహదం: సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి

**కరపత్రం ప్రతినిధి తూ.గో.జిల్లా, (అనపర్తి):** పోలియో వంటి వ్యాధుల నుండి చిన్నారుల రక్షించేందుకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అనపర్తి ఏరియా ఆసుపత్రిలో చిన్నారులకు డాక్టర్ రామ గుర్రెడ్డి పోలియో చుక్కలు వేసారు.అదే విధంగా సచివాలయం-2 పరిధిలోని మార్కండేయ పురం, ఇందిరానగర్,బాబా నగర్ పల్స్ పోలియో కార్యక్రమంలో టిడిపి నేత మామిడిశెట్టి శ్రీను పాల్గొని చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు. ఈ సందరరేగా మామిడిశెట్టు శ్రీను మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పోలియో చుక్కలు వేయించడం ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.





## కూకట్పల్లి సమస్యల పరిష్కారానికి సహకరించండి... ఈటలను కోరిన ఎమ్మెల్యే కృష్ణారావు



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని, గాజుల రామారం తదితర ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు క ృషిచేయాలని కోరుతూ ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజక వర్గం సభ్యుడు ఈటెల రాజేందర్ ని వారి స్వగ ృహంలో ఆదివారం కలిసి కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన అభివ ృద్ధి పనులు కూడా ఈ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని ప్రజా సమస్యల పరిష్కారానికి పార్లమెంట్ సభ్యుడిగా సహకారం అందించాలని కోరగా ఎంపీ ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న గాజులరామారం గ్రామ సర్వే నంబర్ 307 ఏడులోని సుమారు 317 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్లకుండా పట్టా భూముల పేరుతో ప్రభుత్వ భూములను చెరబట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని అందుకు కేంద్రప్రభుత్వ పరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన ఈటెల రాజేందర్ త్వరలోనే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకునేలా చూస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఎంపీ నిధులను కేటాయించడం ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఏమ్మెల్యే మాధవరం క ృషా?రావు కోరారు.

## జిల్లాస్థాయి స్కూల్ డాన్స్ పోటీలు

**జహీరాబాద్ కరపత్రం ప్రతినిధి డిసెంబర్ :21**



న్యూ రాక్ డాన్స్ స్టూడియో మాస్టర్స్ అధ్వర్యంలో pvr గార్డెన్ లో జిల్లా స్థాయి స్కూల్ డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనపర్చినారు. మొదటి బహుమతి గ్రూప్ డాన్స్ సంఘమిత్ర స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. రెండవ బహుమతి గ్రూప్ డాన్స్ మౌంటేశ్వరి స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. సోలో డాన్స్ లో మొదటి బహుమతి ఇందుస్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. సోలో డాన్స్ లో రెండవ బహుమతి లైజియం స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. ఈకార్యక్రమంలో జడ్జి గా కొరియోగ్రాఫర్ రేవంత్, మాస్టర్ రాజా శేఖర్ మాస్టర్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో టౌన్ %ంఱ% వినయ్ కుమార్ మరో రూరల్ పోలీస్ స్టేషన్ si కాశీనాథ్ లు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేసి వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో పాల్గొనీ తమ ప్రతిభను చూపించాలని అన్నారు. ఈలాంటి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులను చైతన్యవంతులను చేస్తున్నా మాస్టర్స్ వినోద్ మరియు పూల్ సింగ్ లను అభినందించినారు. తదనంతరం మాస్టర్స్ మాట్లాడుతూ ఈకార్యక్రమం ఇంత విజయం సాధించటానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన శ్రీనివాస్ నాయక్ మరియు పురుషోత్తం రెడ్డి, వంశీ, వెంకటేశ్వర షాపింగ్ మాల్ యాజమాన్యానికి, రెయిన్బో హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ కి ప్రముఖ వ్యాపార వేత్త అల్లాడి శంకర్ గారికి, లత బ్యూటీ పార్లర్ మేడమ్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు. ఈకార్యక్రమంలో బండి సుధాకర్, డాక్టర్ సౌమ్య, బలరామ్, పవన్, విషు? తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళాను ప్రారంభించిన తుమ్మల నాగేశ్వరరావు







**కరపత్రం ప్రతినిధి శేరిలింగంపల్లి** శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్ మేళ ఉత్సవానికి మినిస్టర్ అఫ్ టెక్స్టైల్స్ , అగ్రికల్చర్ ,మార్కెటింగ్ , కోఆపరేషన్ తెలంగాణ ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదివారం శిల్పారామం కి విచ్చేసి డప్పు వాయించి "అల్ ఇండియా క్రాఫ్ట్ మేళ" ను ప్రారంభించారు. శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు , వీవర్ సర్వీస్ సెంటర్ హెడ్ అరుణ్ కుమార్ కూడా పాల్గొన్నారు. మేళ కొరకు ఏర్పాటు చేసిన చేనేత కళాకారుల స్టాల్స్ ను కలియతిరిగి చూసారు. వారితో మాట్లాడారు. వారు చేపట్టిన కలఖండాలు వారిని ఆకర్షించాయి, జ్యోతి ప్రజ్వలన చేసి కళాకారుల న ృత్య ప్రదర్శన తిలకించారు. హైదరాబాద్ అస్సాం అసోసియేషన్ వారి సంగీతం, బిహు న ృత్యాలు , హ్యాంగ్ కాంగ్ నుండి విచ్చేసిన ఆంధ్రనాట్యం కళాకారులూ సంజయ్ వాడపల్లి బ ృందం ఆగమ నర్తనం, కుంభహారతి, పుష్పాంజలి, శివ కైవారం,ఆధ్యాత్మ రామాయణ కీర్తన, సీత స్వయంవరం, నవజనార్ధన పారిజాతమ్ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. వరంగల్ నుండి విచ్చేసిన కళాకారులూ శ్రీ శంకరాధిత్య మరియు వేదశ్రీ , కరా?టక గాత్ర కచేరి అలరించింది.





## మల్లాడి సొంత నిధులతో యానాం లో వైయస్సార్ స్మృతి మందిరం

### – మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కి సత్కారం

**కరపత్రం ప్రతినిధి తూ.గో.జిల్లా (అనపర్తి/యానాం):** కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి పరిధిలోని యానాం నియోజకవర్గానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన మేలుకు కృతజ్ఞతగా ఆయన పేరిట మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు సొంత నిధులు రూ. కోటి పైగా ఖర్చుతో రెండు అంతస్తుల్లో నిర్మించిన వైఎస్ఆర్ స్మృతి మందిరం, గోశాల నిలయం ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. ఆదివారం ప్రారంభించిన వైయస్సార్ స్మృతి మందిరం, గోశాల కార్యక్రమంలో పార్టీలకతీతంగా పలువురు నేతలు పాల్గొనడం విశేషం. ఈ స్మృతి వనం వైయస్ రాజశేఖర్ రెడ్డి తో మల్లాడి కృష్ణారావు కి ఉన్న స్నేహానికి గుర్తుగా స్మృతి మందిరం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. యానం పట్టణ పరిధిలోని యత్రా గార్డెన్స్ లో మల్లాడి





కృష్ణారావు నివాసం ఎదుటే ఏర్పాటు చేయడం విశేషం. ప్రారంభోత్సవంలో భాగంగా అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిని మల్లాడి కృష్ణారావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ సొంత నిధులతో యానాం లో మల్లాడి కృష్ణారావు ఏర్పాటుచేసిన డాక్టర్ వైయస్ఆర్ స్మృతి మందిరం తల మాణికంగా నిలుస్తుందని అన్నారు. రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, రాజ్యసభ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కెవిపి రామచంద్ర రావు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఏపీ పిసీసీ మాజీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైఎస్సార్సీపి అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, పార్టీ పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల రమణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనబత్తుల మల్లమ్మ మరణించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్.

**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం డిసెంబర్ 21** కురవి మండలం మోదుగుల గూడెం గ్రామానికి అనబత్తుల మల్లమ్మ ఇటీవల అనారోగ్యం తో పరమపదించడంతో వారికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్, కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం



ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్ ,వార్డు మెంబర్ అనుబత్తుల రేఖ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి రాములు, గడీల పుల్లయ్య శ్యామల



శీను, మాద మల్లయ్య మాద శ్రీకాంత్ అనుభవతుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లపై కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన.. అవినీతి మయంగా, దరిద్రంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. తల నరికినా.. పైసా లేదని సీఎం రేవంత్ అంటున్నారని.. అందువల్లే ఇక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లాగే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకుంటున్నారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. తెలంగాణలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని పదేళ్ల నుంచి అంటున్నారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ కలిసి పోటీ చేయలేదు. కానీ, కాంగ్రెస్ పార్టీతో కలిసి బీఆర్ఎస్ బరిలో దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను జైలుకు పంపుతానన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమైయ్యానని నిలదీసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను జైలుకు పంపారా? కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో జైలుకు పంపారా? డ్రగ్స్ కేసులో జైలుకు పంపారా? ఫాం హౌస్ కేసులో జైలుకు పంపారా? కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులు
కాబట్టే కేసీఆర్ ఫ్యామిలిలో ఎవరినీ జైలుకు పంపలేదని ఇరు పార్టీలపై బండి సంజయ్ ధ్వజమెత్తారు .

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓడిన తర్వాత కేసీఆర్ ఎక్కడా కనబడలేదని.. అయితే ఫామ్ హౌజ్ లేదా యశోదా ఆసుపత్రిలో మాత్రమే కనిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఫామ్ హౌజ్ పాలను తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్న ఆయన.. పంచాయితీ ఎన్నికల్లో తమ పార్టీకి గతంలో 100 సీట్లు వస్తే.. ఇప్పుడు 600కు పైగా స్థానాలొచ్చాయన్నారు. లీకు వీరులు అన్ని పార్టీలోనూ ఉన్నారని ఈ సందర్భంగా కౌంటర్ వేశారు.

ఆంధ్రప్రదేశ్(ంనిటరసజీ ఖసజీటiబర)లో కూటమి పాలన అద్భుతంగా సాగుతోందని బండి సంజయ్ కొనియాడారు. 'ఏపిలో కూటమి పాలనకు వందకు వంద మార్కులు పడతాయి. ఈ విషయంలో అనుమానాలున్నవారు మూర్ఖులు. అలాంటివారు ఆసుపత్రికి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలి. ఏపిలో అభివృద్ధిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది' అని కూటమి పాలనపై ప్రశంసలు కురిపించారు.

## 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి

2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఇందులో భాగంగా తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు. రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గా÷-డ్గ÷న్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ఎ÷-లాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ఎ÷-లాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. 'నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు' అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరం నీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.